


మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, నవంబర్ 18, 2023 పేజీలు :

# మరింత అభివృద్ధి చేస్తాం



- ఎన్నికలవేళ ఆగమాగం కావొద్దు
- కేసీఆర్ రైతు పక్షపాతి బిఆర్ఎస్
- తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్
- అభివృద్ధి పనులు చాలా బాగున్నాయ్
- మీ ఉత్సాహం చూస్తుంటే పరకాలలో చల్లా ధర్మారెడ్డి గెలుపు ఖాయమన్పిస్తుంది

**పరకాల, నవంబర్ 17, మనం న్యూస్ :** చల్లా ధర్మారెడ్డి నాదగ్గరకు ఎప్పుడు వచ్చిన నా నియోజక వర్గానికి అది కావాలి, ఇది కావాలి అని అడిగేవాడు తప్పా ఏనాడు తన సొంత పని కోసం అడగలేదని అన్నారు సీఎం కేసీఆర్. మనిషి హైదరాబాద్ లో ఉన్న కానీ మనసు మాత్రం పరకాల చుట్టూ ఉంటుంది, చల్లా ధర్మారెడ్డి జనం మనిషి జనం సాదక బాధకాలు తెల్సిన నాయకుడు-మిగతా 2లో



### తెలంగాణ ఇచ్చింది

# కల్వకుంట్ల కుటుంబంకోసం కాదు

- కల్వకుంట్ల కుటుంబం కోట్ల రూపాయల అక్రమార్జన చేసింది...
- అధికారంలోకి రాగానే ఫామ్ హౌస్ తో పాటు అన్నీ కక్కిస్తాం
- పదేళ్ళ పాలన విసిగెత్తి ప్రజలు కాంగ్రెస్ వైపు వస్తున్నారు
- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ



**వరంగల్, నవంబర్ 17, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సామాజిక తెలంగాణను కెసిఆర్ కల్వకుంట్ల తెలంగాణగా మార్చాడని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ అన్నారు. గురువారం వరంగల్ తూర్పులో నిర్వహించిన విజయభేరి యాత్రలో భాగంగా రోడ్ షో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది తెలంగాణ ప్రజల సస్యశ్యామలం కోసమని తెలంగాణా సపంద ఒక కల్వకుంట్ల కుటుంబానికే చేరిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో 1 లక్ష కోట్ల రూపాయలు కెసిఆర్ ఇంట్లో వేసుకున్నారు. అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దళిత బంద్ పథకం లో ఒక్కొక్క ఎమ్మెల్యే 3 లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్ని డబుల్ బెడ్రూమ్ లు కట్టించారో ఎంతమందికి పంచారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణాలో 20 లక్షల కుటుంబాల భూమిని ధరణి పేరుతో గుంజుకున్నారు. కెసిఆర్ చదువుకున్న కళాశాలను, క్యాపిటల్ కారిడర్ కూడా కాంగ్రెస్ పార్టీయే కట్టిచ్చిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వొస్తే తెలంగాణా మహిళలు బస్ లో తిరిగితే ఒక రూపాయి ఇవ్వనవసరం లేదు ప్రతి నెల మహిళల బ్యాంక్ అకౌంట్ లో 2500 వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి వ్యవసాయ కార్మికునికి 1200 ఇవ్వడం జరుగుతుందని రైతులకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం లో 200 యూనిట్లు కరెంట్ ఉచితం గృహ నిర్మాణం కోసం 5 లక్షలు, -మిగతా 2లో

### కేసీఆర్‌తోనే తెలంగాణ

# అన్ని రంగాలలో అభివృద్ధి

- కాంగ్రెస్ నాయకులతో రైతులకు కరెంటు కష్టాలు
- మరోసారి గెలిపించండి మీ అందరికీ అండగా ఉంటాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్





**పాలకుర్తి, నవంబర్ 17, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులు కరెంటు కష్టాలు పడ్డారని, కెసిఆర్ ఆయంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని-మిగతా 2లో

### నిరుద్యోగ యువతను

# రోడ్డున పడేసిన ఘనత కేసీఆర్‌ది

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**



**ధర్మసాగర్, నవంబర్ 17, మనం న్యూస్ :** ధర్మసాగర్ మండలం పరిధిలోని మలక్‌పల్లి గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు హాజరు కాగా టిపిసిసి ఉపాధ్యక్షులు బండ్రు శోభ రాణి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి కర్ణాటక మంత్రివర్యులు దినేష్ గుండు రావు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం జరిగిన కర్ణాటక సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన మెజార్టీతో ఓట్లు వేయడం జరిగినది, కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మా ముఖ్యమంత్రి మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే ఆ 5 గ్యారంటీ పథకాలను -మిగతా 2లో

### నిరుద్యోగ యువతను

## రోడ్డున పడేసిన ఘనత కేసీఆర్‌ది



**మొదటి పేజీ తరువాయి....** అమలు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఈసారి తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను కూడా అధికారంలోకి రాగానే మొదటిసారి క్యాబినెట్ మీటింగ్ లో తప్పకుండా అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన సింగపురం ఇందిర చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభ రాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలు తప్పకుండా అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఈరోజు ఇక్కడ ఉన్నటువంటి కడియం శ్రీహరి మహిళల పట్ల అనుచితమైన వాఖ్యలు చేస్తూ ఓడిపోతాను అనేటటువంటి భయంతో ఏమి మాట్లాడుతున్నాడో తెలియని దుస్థితిలో ఉన్నాడు కడియం శ్రీహరి కి చెప్పేది ఒకటే మీరు మహిళలను వ్యక్తిగతంగా విమర్శించడం కాదు ప్రత్యక్షంగా రాజకీయంగా ఎదుర్కొనండి అంతేకానీ చౌకబారు మాటలు మాట్లాడుతూ మహిళలకు కించపరిచినట్లైతే ప్రజాక్షేత్రంలో మహిళలు బుద్ధి చెప్తారన్నారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ ఈ గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, సరైన రోడ్డు మార్గం కానీ ఇవ్వలేదు, యువత లక్షల రూపాయలు పెట్టి చదువులు చదువుకొని ఉద్యోగ కల్పన లేక చిన్న చిన్న ఉద్యోగాలకు కూడా దరఖాస్తు పెట్టుకుంటూ వేలల్లో ఖర్చు పెడుతూన్నారు నిరుద్యోగ యువత ఉసురు తగులుతదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలతోపాటు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో ను తప్పకుండా అమలు చేస్తుందని తెలియజేస్తూ తనను స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

### తెలంగాణ ఇచ్చింది

## కల్వకుంట్ల కుటుంబంకోసం కాదు

**మొదటి పేజీ తరువాయి....**

విద్యార్థులకు 5 లక్షల ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మా బలం....బలగం...... మీరే

వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ

బిఆర్ఎస్, బిజెపి రెండు ఒక్కటే, మాజీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ

బీజేపీ, బిఆరెస్ రెండూ ఒక్కటే నని కెసిఆర్ కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వొస్తే కుల గణన చేయడం జరుగుతుందని దేశంలో అర్ఎస్ఎస్, బిజెపి మత రాజకీయం చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ఉద్యమం దేశంలో బిజెపిపై, రాష్ట్రంలో టీఆరెఎస్ పై అన్నారు. రాష్ట్రంలో ఏంఐఎం పార్టీ బిఆరెస్ పార్టీ నీ బలపరిచేదుకు ప్రయత్నం చేస్తుందని తెలంగాణా నుండి కెసిఆర్ ను పంపించి వేయడం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో కూరుకుపోయిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని కాంగ్రెస్ వస్తేనే అట్టడుగు వర్గాల నుంచి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కొండ సురేఖ తెలిపారు. ఈ దోపిడీ ఖప్రభుత్వాన్ని అంతం అందించడానికి ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. మొదటి క్యాబినెట్ మీటింగ్ లో 6 గ్యారెంటీ పథకాల మీద మొదటి సంతకం అవుతుందని తెలిపారు. విజయాభేరి యాత్రలలో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని కొండా సురేఖ మురళీధర్ రావు తెలిపారు.

# ఆలోచన చేసి ఆశీర్వదించండి-మరింత అభివృద్ధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** చల్లా ధర్మారెడ్డి గెలిస్తేనే ప్రస్తుతం పరకాలలో ఉన్న సంక్షేమాభివృద్ధి కొనసాగుతుంది చల్లా ధర్మారెడ్డి ని గెలిపించండి పరకాలలో కోర్టును ఏర్పాటు చేస్తా, రైతుబంధు పదహారు వేలు ఇస్తా, పించన్ ఐదు వేలు ఇస్తా, చల్లా ధర్మారెడ్డి గెలుపు ఖాయమైంది మెజార్టీనే తేలాలి అన్నారు సీఎం కేసీఆర్.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ" ఎన్నికలు రాగానే ఆగమాగం కావోద్దు.. మాయ మాటలను నమ్మి మోస పోవద్దు. నవంబర్ ముప్పై తారీఖున ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ మూడో తారీఖున ఎవరు గెలుస్తారు అనేది తేలిపోతుంది.. ఆ తర్వాత అసలు ముచ్చట మొదలవుతుంది. పరకాలలో ఎవరు గెలిస్తే అక్కడ అధికారంలోకి వాళ్ళు వస్తారు. చల్లా ధర్మారెడ్డి గారు పరకాలలో కోర్టు కావాలని అడిగారు. హైకోర్టు జడ్జిని అడిగి ఆ కోర్టును ఇక్కడ ఏర్పాటు చేస్తాను. చల్లా ధర్మారెడ్డిని గెలిపిస్తే పరకాలలో రైతుబంధు పదహారు వేలు వస్తాయి. పించన్ ఐదు వేలు వస్తాయి.

కాంగ్రెసోల్లు బీజేపోళ్ల మాటలను నమ్మితే ఆగమయ్యేది మన బతుకులే. అసలు ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కదా.. కాంగ్రెస్ పాలనలో రైతన్నల ఆత్మహత్యలు. కరెంటు కష్టాలు.. నేతన్న గీతన్నల ఆత్మహత్యలు.. ఇదే పరకాలో ఆడబిడ్డలు తాగునీళ్ళ కోసం బిందెలతో ధర్నాలు చేసేది కదా.. తెలంగాణ రాగానే రైతుబాగుంటే దేశం బాగుంటుందని రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాము.. సంపదను పెంచుతున్నాము.. పంచుతున్నాము.. రైతుబంధు వేస్ట్ అని పీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. రైతుబంధు వేస్తా.. ? మూడు కరెంటు చాలు అని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అంటుండు. ధరణిని ఎత్తేస్తామని కాంగ్రెస్సోళ్ళు అంటున్నారు. ధరణిని ఎత్తేస్తామనేవాళ్లను బంగళాఖాతంలో కలిపేద్దామా..?, మూడు గంటల కరెంటు కావాల్నా..? ఇరవై నాలుగంటల కరెంటు కావాల్నా ఆలోచించుకోవాలి..?. పరకాలలో చల్లా ధర్మారెడ్డిని గెలిపించండి.. చల్లా ధర్మారెడ్డి అడిగిన పనులన్నీ చేసి పెడ్తా అని అన్నారు.

అంతకుముందు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ" గత పదేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పరకాల నియోజకవర్గంలో వెయ్యి నుండి రెండు వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసుకున్నాము. దేశంలో తెలంగాణలో ఎక్కడ లేని విధంగా మెగా కాకతీయ టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుతో లక్షమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాము. ఒక్క సంగెం పరకాల మండలంలోని పదకొండు వేల మంది యువతకు ఉపాధి కల్పించబోతున్నాము. పరకాల లో ఆర్డీఓ ఆఫీసును ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఏర్పాటు చేసుకున్నాము.. నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కన్పిస్తుంది. అభివృద్ధి చేసిన నేను మీ ముందు ఉన్నాను.. కారు గుర్తుకు ఓటెసి గెలిపించి ఆశీర్వదించండి. మీకు సేవ చేసుకుంటాను అని అన్నారు.

### కేసీఆర్‌తోనే తెలంగాణ

# అన్ని రంగాలలో అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి....** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వావిలాల, మల్లంపల్లి, కొండాపురం, దర్దేపల్లి, వల్మీడీ, ముత్తారం, మంచుప్పుల, చెన్నూరు, విస్నూర్, విష్ణుపురం కాలనీ తీగారం, లక్ష్మీనారాయణపురం గ్రామాలలో ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ కనిపించిన చిన్నపిల్లలను, వృద్ధులను, మహిళలను పలకరిస్తూ గౌడ అన్నలు తీసుకొచ్చిన కల్లు రుచి చూశారు. మంగళ హారతులతో బతుకమ్మలతో, డోలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నియోజకవర్గం లో నీటి చుక్కా రాకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అలాంటిది నేను మహారాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాది జైలు కు వెళ్లినా సరే మన ఎస్ఆర్ఎస్పి కాలువకు నీళ్ళు తెప్పించడం వల్ల ఈ రోజు మన గ్రామాలన్నీ పచ్చని పొలాలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కరెంట్ లేక ఏ రకమైన సాగు లేక పొలాలన్నీ బీడు వాలిపోయాయని అలాంటిది 24 గంటల కరెంట్ తో సాగు నీరు తెచ్చుకున్నామని చెప్పారు. రైతుబంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి ఇంకా ఇలా చెప్పుకుంటుపోతే అన్ని వర్గాలు అభివృద్ధి చెందే పథకాలు చాలా తీసుకొచ్చామని ఆయన అన్నారు. మీ కష్టకాలం లో





కరోనా సమయం లో మిమ్మల్ని ఆదుకున్నాను..కొన్ని కోట్లు ఖర్చు పెట్టి ఇంజెక్షన్లు, ఆక్సిజెన్ సిలిండర్, ట్రీట్మెంట్ చేయించానని చెప్పారు. వేల మంది మహిళలకు కుట్టుమీషన్ లో ట్రైనింగ్ ఇప్పించి సంగెం టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు ఇప్పించానని ఇంకా ఇప్పిస్తానని యువకులకు 23 వేల డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించి వాళ్లకు భవిష్యత్ కోసం భీమా చేయించామని ప్రతి గ్రామం లో 70-80 మంది చదువుకున్న యువతి యువకులకు వారి స్కిల్స్ కి తగిన విధంగా హైదరాబాద్ లో ట్రైనింగ్ ఇప్పించి వారికి తగిన జాబ్స్ ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరోసారి గెలిపించండి మీకు అండగా ఉంటానని ఆయన అన్నారు తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని పార్టీ హయంలో కరెంటు కష్టాలు అనుభవించారని చెప్పారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేశానని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తానని ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ భవిష్యత్తు ఉందని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కెసిఆర్ ను తనకు అండగా ఉండాలనిఆయన ప్రజలను కోరారు. ప్రచారానికి హాజరైన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ దయన్న మన నియోకవర్గాన్ని మన రాష్ట్రం లోనే అభివృద్ధి లో 4 వ స్థానం లో నిలిపారని కేవలం 10 సంవత్సరాల్లో ఇంత అభివృద్ధి చేసుకున్నాం..కేవలం దయన్న ఉండబట్టే ఇదంతా జరిగిందని ఆమె చెప్పారు. కనీస వాలు ఏవో 6 పథకాలను మనమిచ్చే పథకాలనే కాపీ కొట్టి చేస్తామంటున్నారు..ఎన్ని సార్లు గెలిపించారని ముఖ్యం కాదు, ఎంత అభివృద్ధి చేశామన్నదే ముఖ్యమని ఆమె చెప్పారు. ఎన్నికల్లో దయాకర్ రావు భారీ మెజార్టీతో గెలిపించాలనిమీరు వేసే ఓటు లోనే మీ పిల్లల భవిష్యత్ ఉందని చెప్పారు.కాంగ్రెస్ నాయకురాలు డబ్బులతో నాయకులను , ప్రజలను కొంటా ఓట్లు కొంటా అంటుంది మీరు అలా అమ్ముడు పోయేవాల్లా..?వాళ్ళు దయన్నను అనడానికి ఏ ఒక్క అవినీతి మచ్చ లేదని ఒక్క ఫోన్ కొడితే అందరికీ అందుబాటులో ఉండే వాడు మీ దయన్న..మంచికి చెడుకు అన్నిటికీ పిలుస్తున్నారు మరి మేము సమస్యలకు పిలువరా..? ఎన్నికలప్పుడు మాత్రమే గుర్తొస్తే ఎలా..?ఈ పార్టీ ఆ పార్టీ అని మారే నాయకులను అస్సలు మీరు నమ్మి వారి వెంట వెళ్లొద్దు, కేవలం డబ్బి కోసమే వెళ్తారు వాళ్ళు. అభివృద్ధిపై దృష్టి పెట్టరని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో ఎన్నారై తిరుపతిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జెడ్పిటిసి పి శ్రీనివాసరావు ఆయా గ్రామాల సర్పంచులు గంట పద్మ భాస్కర్ భాగ్యమ్మ ఇమ్మడి ప్రకాష్ సైదులు భాస్కర్ రెడ్డి కొమురయ్య పార్వతి రాజేశ్వరరావు యాకయ్య బుర్ర కుమారస్వామి బాలునాయక్ మల్యాల సరిత రాములమ్మ ఎంపీటీసీలు మౌనిక వసంత కళింగరావు మాటూరి యాకయ్య సోమయ్య దయన్న దివ్యంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి దిండిగాల వెంకన్న వెంకటేష్ మధు ఆయా గ్రామాల ఇంచార్జులు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పరకాలలో కాంగ్రెస్‌కి బిగ్ షాక్

**-కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ బిఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసి..**

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా**



**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాలలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ ఎంపిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రజినికర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని, పరకాల లో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్వేత పత్రమైన అభయహస్తం మేనిఫెస్టోని మల్లికార్జున్ ఖర్గేకి అందజేస్తున్న మరికంటి భవాని రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 17, మనం న్యూస్ :** ప్రజల ఆకాంక్షకి శ్వేత పత్రమైన అభయహస్తం మేనిఫెస్టోని శు క్రవారం తాజ్ కృష్ణ హెూటల్లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి అందజేసారు.

## కొమ్మూరి విస్తృత ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మనసంపల్లె, సాల్వపూర్ గ్రామాలలో జనగామ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రతి గ్రామంలో కోమ్మూరికి అనూహ్య స్పందన లభించింది. ఆరు గ్యారెంటీ ప్రతకాల మీనిఫెస్టోను వివరిస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. రామచంద్రాపూర్ గ్రామంలో సుమారు 150 మంది వివిద పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ లో కొమ్మూరి సమక్షంలో చేరారు. వారితో పాటు ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ఆ పార్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ ముదిరాజ్‌ల మద్దతు అరూరికే



**వర్ధన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ముదిరాజ్ కులస్తుల పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కే నని అరూరి రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించడానికి ముదిరాజ్ కులస్తులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ముదిరాజ్, మత్స్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ముదిరాజ్ కులస్తులకు పెద్ద పీట వేశారని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తు చేసి ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికులకు వాహనాలు సైతం అందించారాని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముదిరాజ్ ల ఆత్మగౌరవం పెరిగిందని అన్నారు. ముమ్మందు మరింత అభివృద్ధి సాధించేందుకు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఉదయ్ కిరణ్, ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంగర, రంగయ్యపల్లి గ్రామాలలో పొన్నంకు జన నీరాజనం



**.బీమదేవర పల్లి, నవంబర్ 17, మనం న్యూస్ :** మండలంలో ని వంగర, రంగయ్య పల్లి, మాణిక్యపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ వంగరలో నిర్వహించిన ప్రచారంలో పెద్ద ఎత్తున జనాలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుల్ల తో ఆడవారు బతుకమ్మ ఎత్తుకొని ఆయనకు స్వాగతం పలికారు. పొన్నం ప్రభాకర్ వారితో నడుస్తూ డప్పు వాయించారు చాలామంది జనం ఒకేసారి మీదికి రావడంతో కొద్దిగా అస్వస్థతకు గురయ్యారు. ఎక్కడ చూసినా జనమే కనబడుతూ అడుగడుగునా పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. చాలామంది ప్రజలు ఆయనతో కరాచలనం చేయడానికి ఎగబడ్డారు. వంగర లో మాట్లాడుతూ సతీష్ బాబు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఏ ఒక్క గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేదని దళిత బంధు ఒక్కరికైనా ఇచ్చారా అని గృహలక్ష్మి కింద లక్ష రూపాయలు ఎవరికైనా ఇచ్చారా అని బీసీ బందు ఎంతమందికి వచ్చిందని విమర్శించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉండి ఈ నియోజకవర్గానికి ఏమీ చేయలేకపోయారని ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ మండల శాఖ ఆదరి శ్రీనివాస్, మంచాల తిరుపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 200 కు పైగా కార్యకర్తలతో స్వాగతం పలికారు. అంతేకాకుండా వివిధ పార్టీల నుండి 200 కు పైగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ప్రతి పల్లెలో పొన్నం కు ఘన స్వాగతం లభిస్తుంది. మాణిక్యపూర్ లో కూడా ఎటు చూసినా జనమే నిలిచిపోయింది ఆయన రాక కోసం రాత్రి 9:30 దాకా ప్రజలు ఎదురుచూస్తున్నారు. మాణిక్య పూర్ లో కూడా చాలామంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్లో చేరారు.

# హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్...

**ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**



**నర్మెట్ట, నవంబర్ 17, మనం న్యూస్ :** ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అఖండ విజయం అని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ బూటకపు మాటలు నమ్మవద్దని సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న కేసీఆర్ ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు వ్యాపార కేంద్రాలలో పాదయాత్రగా ప్రచారం నిర్వహించిన ఆయన డాక్టర్ మేకల రమేష్ ప్రథమ చికిత్స కేంద్రంలో పలువురికి సెతస్కోప్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అమ్మ క్లినిక్ నిర్వాహకులు మేకల రమేష్ దంపతులను పార్టీలోకి రావలసిందిగా సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాసరెడ్డి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజు రెడ్డి, కోఆర్డినేటర్ నీరటిసుధాకర్, ఎంపీపీ తేజావద్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలో శ్రీనివాస్, సర్పంచ్ రామలి శివరాజ్ గుప్తా, ఉప సర్పంచ్ ఉన్నారు.

## పోలింగ్ బూత్ ను పరిశీలించిన అధికారులు



**నర్మెట్ట, నవంబర్ 17, మనం న్యూస్ :** పోలింగ్ కేంద్రాలలో వసతులు తప్పనిసరిగా కల్పించాలని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ నరేందర్ అన్నారు. మండలంలోని పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించిన ఆయన వారికి పలు సూచనలు చేశారు. దివ్యాంగుల కోసం రాంపులు ఏర్పాటు చేయాలని విద్యుత్తు తాగునీరు మరుగుదొడ్లు, ఫర్నిచర్ల వసతులు కల్పించాలని కార్యదర్శులకు బిఎల్ఓ లకు సూచించారు. ఆయన వెంట పిఆర్ఏఈజీ ప్రదీప్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్ బిఎల్‌వో లు చిర్రా వెంకట్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ శ్వేతా తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



**టేకుమట్ల, నవంబర్ 17, మనం న్యూస్ :** టేకుమట్ల మండలం గరిమెళ్ళ పల్లి గ్రామానికి చెందిన చిట్టి రాజశేఖర్ 28 అనే వ్యక్తి ఇటీవల మరణించగా గరిమెళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లవెల్లి విజేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు వారి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, డిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, గ్రామ మాజీ సర్పంచ్ సోరుపాక సదానందం, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మద్దెల కుమార్, ఉపాధ్యక్షులు నల్లబెల్లి మొండయ్య గ్రామ బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల రవీందర్, గ్రామ నాయకులు పిట్టల సుధాకర్, వంగల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్ళికి ఆర్థిక సహాయం



**బచ్చన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** శుక్రవారం కొన్నే గ్రామానికి చెందిన యాట నర్సయ్య - యాట నర్సవ్వల కూతురు యాట శిరీష వివాహానికి హాజరైన సర్పంచ్ వెంకట్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎవరైనా ఆపదలో ఉన్నారని తనదృష్టికి వస్తే తప్పకుండా సహాయం చేస్తానని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికంగా సహకారం అందించిన ఉప్పరపల్లి గ్రామస్తులు



**చెన్నారావుపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** ఇటీవల కాలంలో చెన్నా రావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నవీళ్ల రజిత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. మృతురాలు నవీల్ల రజిత ఆమె భర్త యాకయ్య లు ఇద్దరు వికలాంగులు బార్య చనిపోవడంతో భర్త యాకయ్య పరిస్తితి తెలుసుకున్న గ్రామ పెద్దలు దాతల సహకారంతో వాట్సఅప్ గ్రూప్ సభ్యులు 22,500 వేలు రూపాయలను సేకరించి యాకయ్యా కు అందించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడు - గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ మాట్లాడుతూ ఈ డబ్బులను బ్యాంకు లో లేదా పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి, వారి ఆరోగ్య రీత్యా ఉపయోగించాలి అని సూచించడం జరిగింది. గ్రామస్తులకు విద్య ఉద్యోగం లో రాణించడానికి గ్రూప్ సభ్యులు సహకారం గొప్పగా ఉందని, ఇలాంటి కార్యక్రమంలో సహకరిస్తూ ఆర్థిక సహాయం చేస్తున్న గ్రామస్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మృతురాలి భర్త యాకయ్య మాట్లాడుతూ ఈ ఆర్థిక సహకారం అందించిన పెద్దలు అందరికీ మా కుటుంబం రుణపడి ఉంటుంది అని ధన్యవాదాలు తెలిపారు.గ్రామ పెద్దలు, విద్యావంతులు అందె వెంకటేశ్వర్లు, బొమ్మెర సతీష్, వట్టే రవికిరణ్, రుద్రు రాజు, మొగిలి, స్వామి, బాల కృష్ణ, మాడుగుల కుమారస్వామి, బాబు, ఊడుగుల శ్రీనివాస్, మహమ్మద్ షరీఫ్, విజేందర్, కటుకూరి రాజు లతో పాటు కుటుంబ సభ్యులు పూలమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి, అండగా ఉంటా మీ సేవ చేసుకుంటా

### -కుర్మ సంఘం ఆత్మీయ సమ్మేళనం.. పాల్గొన్న కడియం



**లింగాల ఘణపురం, నవంబర్ 17, మనం న్యూస్ :** నన్ను గేలుపిస్తే మీకు అండగా ఉంటూ సేవా చేసుకుంటానని బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వేడుకల భవనంలో జరిగిన కురుమల ఆత్మీయ సమ్మేళన సభకు అధిక సంఖ్యలో కురుమ కులస్తులు హాజరై సాంప్రదాయ డోలు చప్పుల్లతో కోలాటాలతో కడియం శ్రీహరికి భారీ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశానికి మండల అధ్యక్షుడు బండ చంద్రమోహన్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కురుమ కులస్తుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమల కుల వృత్తిని ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరికి గొర్లు అందజేశారన్నారు. ఇంకా కొంతమందికి ఎన్నికల తర్వాత అందిస్తారన్నారు. నేడు కురుమ సంఘం డోలు వాయిద్యాలు ఖ్యాతి కండాంతరాలను దాటింది అన్నారు. చుక్క సత్తయ్య ఒగ్గు కథ ద్వారా జాతి ఔన్నత్యాన్ని పెంపొందించారన్నారు. గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య స్పూర్తిగా తెలంగాణ ఉద్యమం సాగింది అన్నారు. మండల కేంద్రంలో కోటి రూపాయలు వెక్షించి దొడ్డి కొమురయ్య స్మార్గ భవన్ నిర్మిస్తానన్నారు. అదే విధంగా చుక్క సత్తయ్య స్వగ్రామమైన మాణిక్య పురంలో 40 లక్షల రూపాయల వ్యయంతో సుక్క సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కురుమ కులస్తుల లోని పేదలకు గృహలక్ష్మి ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ బిజెపిని మాయమాటలు చెబుతాయని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. నేను ప్రజా సేవ చేయడం కోసం వచ్చానని 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతికి అక్రమాలకు పాల్పడలేదు అన్నారు. జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు అండగా నిలుస్తానన్నారు. నన్ను గెలిపించి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తానని మరోసారి విజ్ఞప్తి చేశారు. అనంతరం కురుమ సంఘం నాయకులు గొంగడిని కప్పి గొర్రె పిల్లల చేతుల పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం మండల అధ్యక్షులు బండ చంద్రమౌళి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, గొరిగే మదర్, గవ్వల మల్లేష్, పాపయ్య, మాజీ వైస్ ఎంపీపీ చౌదర్పల్లి శేఖర్, ఎంపీటీసీ మాధవి కుమార్, వీరస్వామి, ఉపసర్పంచ్ కవిత వెంకటేష్, ఎంపిటిసి రేగు అంజయ్య, శ్రీశైలం, రేగు శ్రీశైలం, సాయి మల్లయ్య, శ్రీశైలం, బుచ్చిరాజు, కృష్ణ, శీను, రాములు, భాష, స్వామి, మల్లేష్, వీర సాయి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. నెల్లుట్ల, కుందారం గ్రామాలలో అభ్యర్థి కడియం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం





### -పోచంపల్లి ఫౌండేషన్ మహిళలకు అండ
### -ఉపాధికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం
### -ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అభ్యర్థి కడియం

**లింగాల ఘణపురం, నవంబర్ 17, మనం న్యూస్ :** మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాడని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఒక వేడుకల మందిరంలో జరిగిన మహిళకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మహిళా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలనె లక్ష్యంతోనే పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చామన్నారు. అందులో ప్రావీణ్యం పొందిన వారికి కుట్టు మిషన్లు కూడా అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 4500 మంది శిక్షణ ఇచ్చి 3700 మందికి ఉచితంగా మిషన్ కూడా అందించినట్లు తెలిపారు. లింగాల గణపురం మండలంలో వెయ్యి మంది మహిళలకు భోజన వసతి కల్పించి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. వారికి కూడా మిషన్ అందిస్తామన్నారు. త్వరలోనే మరో గ్రూపు ఏర్పాటుచేసి శిక్షణ కూడా ఇస్తామని అన్నారు. మా ఫౌండేషన్ లక్ష్యం మహిళల ను చైతన్యపరిచి వారికి జీవన ఉపాధి కల్పించే విధంగా శిక్షణ ఇవ్వడమే అన్నారు. త్వరలోనే టెక్స్టైల్స్ పార్కు ద్వారా ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు, సంక్షేమ హాస్టల్లో నీ విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫాంలు అందిస్తుందన్నారు. కుట్టు మిషన్ల శిక్షణ పొందిన వారికి జీవన ఉపాధి కల్పించడం కోసం ఉచిత యూనిఫాం లు కుట్టించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. అదేవిధంగా మహిళల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి కూడా నెలకు 25,000 సంపాదించే విధంగా వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరు కార్ గుర్తుకు ఓటు వేసి కడియం శ్రీహరి ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మహిళకు జీవన ఉపాధి కల్పించే లక్ష్యంగా పయనించడం అభినందనీయమన్నారు, కుట్టుమిషన్ లో శిక్షణ తీసుకున్న మహిళ కోసం 40 లక్షల రూపాయలతో వర్క్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పలువురికి ఉచితంగా దుస్తుల పంపిణీ చేసే దుస్తులను కూడా మీరే తయారు చేసే విధంగా అవకాశాలు కల్పిస్తాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. పుట్టిన పిల్లనుండి వృద్ధుల వరకు సంక్షేపతకం అందుతున్నాయి అన్నారు, మిషన్ కుట్టే వారికి ఆరు నెలలు పని కల్పించేందుకు కృషి చేస్తానన్నారు, సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల 3000 రూపాయలు అందించినట్లు తెలిపారు, అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు,నా తుది శ్వాస ఉన్నంత వరకు ప్రజాసేవ చేయాలనీ నా సంకల్పమని అందుకే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బి శ్రీనివాస్, సర్పంచ్ లు చిట్ల స్వరూపారాణి భూపాల్ రెడ్డి, కడారి కృష్ణ. దేవేంద్ర, దూసర్ గణపతి, కాటం విజయ, మరి లక్ష్మి భాస్కర్, శ్వేత పూర్ణచందర్, భవాని రాము, శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసి ఫోరంమండల అధ్యక్షురాలు గండి మంగమ్మ యాదగిరి, బర్ల మాధవి, గోలి రాజిరెడ్డి, సిద్దు గౌడ్, మాజీ ఎంపీపీ బోయిని శిరీష రాజు, నాయకులు బొల్లంపల్లి నాగేందర్, చిట్ల భూపాల్ రెడ్డి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుష్గంపల్లి ఆంజనేయులు, బసవగాని బాల మల్లేష్, వేముల కృష్ణారెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్ బుసిగంపల ఉపేందర్, గవ్వల మల్లేశం, గంగాధర్, మోట వీరస్వామి, గుర్రం బాలరాజు, దూసరి సోమ నరసయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత, ప్రశాంత పారదర్శక, వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి**



**ములుగు, నవంబర్ 17, మనం న్యూస్ :** జిల్లాలో ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత, ప్రశాంత, పారదర్శక వాతావరణంలో నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారైనాయని, వారికి గుర్తులు కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ నెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, వీరిలో కొందరు అభ్యర్థులు అదనంగా నామినేషన్ దాఖలు చేయగా ఈ నెల 13 వ తేదీన నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఇద్దరి అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా లేకపోవడంతో రద్దు చేయడం జరిగిందని వివరించారు. 15వ తేదీన నామినేషన్లు ఉపసంహరణ కార్యక్రమంలో మరో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, ప్రస్తుతం 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 2 లక్షల 20 వేల 886 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫారం 12 డి క్రింద 80 సంవత్సరాలు పైబడ్డ, పిడబ్ల్యూడి ఓటర్లకు తీసుకున్న 169 ఓటర్లకు ఇంటి వద్ద నుండే ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో ముందుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇంటి వద్ద నుండే ఓటు వేసే సందర్భంలో అన్ని పార్టీల నాయకులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో 303 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు నిర్వహించిన అనంతరం ఓటు వేసిన ఈవీఎం యంత్రాలను భారీ బందోబస్తు మధ్య డిగ్రీ కళాశాలలో రిసీవింగ్ తదుపరి కలెక్టరేట్ కు తరలించడం జరుగుతుందని వివరించారు. వచ్చే నెల మూడో తేదీన ఈవీఎం యంత్రాలను కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ప్రత్యేక హాల్లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల రోజు ఈవీఎంలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ఈసీఐఎల్ నుండి రెండు టీంలను పంపించాలని ఎన్నికల కమిషన్ కోరడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో సమగ్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 నుండి బిఎల్వో ల ద్వారా ఇంటింటికి ఓటర్ సమాచార స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఓటర్ స్లిప్ లలో ఓటరు తన ఓటు హక్కును ఏ పోలింగ్ స్టేషన్ కు వెళ్లి వినియోగించుకోవాలో మ్యాప్, లోకేషన్ సమగ్ర సమాచారం అందులో ఉంటుందని తెలిపారు. ఈ నెల 30 వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో డిపిఆర్ఓ యండి. రఫిక్, జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**-ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్**



**ములుగు, నవంబర్ 17, మనం న్యూస్ :** పోలింగ్ రోజున స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ములుగు అసెంబ్లీ నియోజక వర్గ కేంద్ర ఎన్నికలసాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, జరగబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీం కు తగు సూచనలుచేయవచ్చిన తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసాననే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారిణి మాట్లాడుతూ, మైక్రోఅబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి కళ్లు, చెవుల వంటి వారిని, గతంలో జరిగిన ఎన్నికలలో హింసాత్మక సంఘటనలు, బెదిరింపులకు పాల్పడడం, నిర్దిష్ట అభ్యర్థికి అనుకూలంగా అసాధారణంగా అధిక ఓటింగ్ జరిగడం మొదలైన వాటి ఆధారంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, స్టిల్ ఫోటోగ్రఫీ మొదలైన వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది మైక్రోఅబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏటుకూరి జయరాజు ఆధ్వర్యంలో రాహుల్ రోడ్ షో కి కదిలిన కార్యకర్తలు



**చెన్నారావుపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేటలో ఏఐసిసి సభ్యుడు రాహుల్ గాంధీ రోడ్ షోకు ట్రాక్టర్లు, ఆటోలు, బైక్ లపై భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో శాఖమూరి పాపారావు, జోర్జెన్, ఏటుకూరి దేవదానయ్య, శౌరి రాజు, జోజి, నవీన్, థామస్, జోజి, దాసయ్య, ఎండీ నిజాం, రాయన్న, మహిళా నాయకురాలుశోభ, మంద రాజు, మంద నరేష్, మంద విజయ్ ,సారయ్య, సేవ్య భారీగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అరూరి రమేష్ ని గెలిపించండి



**వర్ధన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణం లోని 11 వ డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరిని గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, మడిపెల్లి లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, రామగిరి, ప్రశాంత్, బొజ్జ ప్రభాకర్, బూత్ కన్వీనర్ సిలివేరు రాజు, అధ్యక్షులు తోట శ్రీనివాస్ పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్, కంజర్ల రవి, నాయిని రాజు, కుదురుపాక ప్రసాద్, మహమ్మద్ మయినుద్దీన్, పొడిషెట్టి గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి భరోసా బిజెపినే : కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ 43 వ డివిజన్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఆ పథకాల ద్వారా ఎన్ని నిధులు రాష్ట్రానికి వస్తున్నాయో ఈ రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఎలా దారి మళ్లిస్తూ పథకాలను బీఆర్ఎస్ పార్టీ తమ పథకాలని చెప్పుకుంటు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దని అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో కూడా సంపూర్ణంగా అమలవ్వడానికి భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించిన వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మార్తినేని ధర్మారావు, అభ్యర్థి ఇంచార్జ్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్, ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, 43 వ డివిజన్ అధ్యక్షులు మల్లాడి రాంరెడ్డి ,డివిజన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి లక్ష మెజారిటీతో గెలుపు ఖాయం

**-మండల సీనియర్ నాయకులు బిర్రు మధు**



**రఘునాథపల్లి, నవంబర్ 17,(మనం న్యూస్):** మండ లం కేంద్రంలో స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మె ల్సీ కడియం శ్రీహరి ఆదేశా నుసారం ఈనెల 20వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు, కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలిపించడం కోసం గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు బిర్రు మధు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలిపించడం కోసం అందరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దుబ్బాక రాజు గౌడ్,వార్డు సభ్యుడు శతరాశి నరేష్, కదారి సురేష్, ఇమ్మడి శెట్టి రఘురామ్,రామగుండం హరీష్,పసులది మహేందర్, ద్వావరా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

**-కడియం గెలుపులో ప్రజలు భాగస్వాములు కావాలి**
**-జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్**



**రఘునాథపల్లి, నవంబర్ 17, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. స్టేషన్గన్పూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ, కడియం శ్రీహరి గెలుపులో ప్రజలు భాగస్వాములు కావాలని జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కోరారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి, ఎల్లారెడ్డి గూడెం గ్రామలలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గోవర్ధనగిరి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మారుజోడు రాంబాబు, మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడపకు చేరాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రేపటి నుండి మహిళలతో ఇంటింటికి బొట్టు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల 20వ తేదీన స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటు న్నారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోవర్ధనగిరి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సదానందం, గ్రామ సర్పంచ్ అనిత - శ్రీనివాస్ ఉపసర్పంచ్ స్వప్న - రాజు, ముప్పిడి యాదగిరి, దొనికెల రమాదేవి, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ మడికంటి మాధవి మధు, ఉప సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ శెట్టి మాధవరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పెంతల ఎల్లారెడ్డి,గడ్డం పరశరాములు, గడ్డం మధు, బైరబోని బాలరాజు, రుక్కమ్మ,ప్రశాంత్, యాకయ్య, మహేందర్,సత్యలక్ష్మి,మానస, శోభ,లక్ష్మీ, రేణుక, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమావేశానికి ముఖ్యాతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ టౌన్, నవంబర్ 17, మనం న్యూస్ :** 32 వ డివిజన్ లో శ్రీ తారకరామా పరపతి సంఘం అధ్యక్షులు బత్తిని లింగయ్య, ప్రధాన కార్యదర్శి గోగికార్ రవీందర్, గొట్టం ఐలయ్య, భరత్, రవి వారి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా తారకరామా పరపతి సంఘం ఏకగ్రీవంగా ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే నరేందర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి, 39 డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, 32 డివిజన్ ఎన్నికల ఇంచార్జ్ సంజయ్ బాబు, కుడా డైరెక్టర్ మోడెమ్ ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మాజీ కార్పొరేటర్ మెడిద మధుసూదన్, వెల్ది శివమూర్తి, గోగికార్ రవీందర్, సత్యనారాయణ, నెల మళ్ళక్క, మెంతుల రేణుక, ఎండి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాహుల్ గాంధీ



**వరంగల్, నవంబర్ 17, మనం న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాహుల్ గాంధీ ని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తూర్పు అభ్యర్థి కొండా సిరేఖ ఏఐసీసీ ఇంచార్జిలు దాల్వి సంజయ్ కర్ణాటక హెల్త్ మినిస్టర్ దినేష్, జిల్లా నాయకలతో కలిసి రాహుల్ గాంధీ ని కలువడం జరిగింది. ఈ సందర్బంగా రాహుల్ గాంధీ రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆశయం తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని పేదప్రజలు తెలంగాణ ఫలాలు అనుభవించాలి అని రాహుల్ ఆశయం కోసం వరంగల్ లో, తెలంగాణ లో కాంగ్రెస్ ని అధికారం లోకి తీస్కుని రావటం కోసం అహర్నిశలు శ్రమించి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తీస్కోస్తాం అని డాక్టర్ రామకృష్ణ అన్నారు.

# మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ టౌన్, నవంబర్ 17, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 66 వ డివిజన్ హసన్పర్తి కేంద్రానికి చెందిన బీఅర్ఎస్ సీనియర్ నాయకులు గరిగే మురళి సతీమణి పద్మావతి అనారోగ్యం తో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన అనంతరం 56 డివిజన్ గోపాల్పూర్ కి చెందిన బిఅర్ఎస్ నాయకులు కందుకూరు మహేందర్ సోదరుడు రాజు అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ వారి కుటుంబాన్ని పరామర్శించినారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# చెక్ పోస్ట్, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ కిరణ్ ఖరే



**మొగుళ్లపల్లి, నవంబర్ 17, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని చెక్ పోస్ట్, పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎస్పీ కిరణ్ ఖరే తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద విధులను నిర్వర్తిస్తున్న పోలీస్ లకు తగు సూచనలు చేశారు. చెక్ పోస్ట్ వద్ద నుంచి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి..వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికలలో డబ్బులను పంచకుండా..మద్యం ఏరులై పారకుండా చూడాలని ఆయన పోలీసులను ఆదేశించారు. అనంతరం ఎస్ఐ జాడీ శ్రీధర్, కేంద్ర బలగాలతో కలిసి మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. పోలింగ్ సజావుగా జరిగేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా..ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఎన్నికలు సజావుగా సాగేలా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కన్నీళ్లే

**-చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్**



**మొగుళ్లపల్లి, నవంబర్ 17, మనం న్యూస్:** కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికి తిరుగుతూ..ప్రజలకు వివరిస్తూ..ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కొత్త పింఛన్ రావాలంటే..అప్పటికే పింఛన్ వస్తున్న వారు చనిపోతేనే కొత్త పింఛన్ వచ్చే అవకాశం ఉండేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఉంటే వార్త అని, నేడు బీఆర్ఎస్ లో కరెంటు పోతే వార్త అని..నాడు రైతు ఆత్మహత్యలు నేడు..రైతుబంధులు ఇవన్నీ ప్రజలు గమనించాలని కోరారు.అధికార దాహంతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు చూస్తున్నాయని విమర్శించారు. పనిచేసే వారికే పట్టం కట్టి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని మరోసారి ఆశీర్వదించి..భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు మడిపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



వావిలాల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## ఇంటింటి ప్రచారం చేసిన పొన్నాల



**జనగామ, నవంబర్ 17, మనం న్యూస్ :** జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపుకై చేర్యాల పట్టణంలో మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు పొన్నాల లక్ష్మయ్య ఇంటింటి ప్రచారం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ రఘునాథపల్లి మండల కార్మిక శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**రఘునాథపల్లి, నవంబర్ 17, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర నాయకత్వంలో నియోజక వర్గ కేంద్రం పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు మంద రమేష్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మినుముల వెంకట్ రెడ్డి, శాగ శ్రీనివాస్, గాదె మహేందర్ రెడ్డి, పేర్నె రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ ఫలాలు అందాలంటే

# బీఆర్ఎస్ పాలన రావాలే

**కమాన్ పూర్ నవంబర్ 17 మనం న్యూస్:** మనం ఓటు వేసే ముందు ఐదేండ్లు మన కండ్ల ముందు ఏ నాయకుడు ఉంటాడని ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్తి పుట్ట మదూకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మహాదేవ్‌పూర్ మండలం దుబ్బగుడెం, ఎంకపల్లి, కిష్టరావు పేట,బ్రమ్మణపల్లి, రాపెల్లికోట, పెద్దంపేట్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం కోసం ఆయా గ్రామాలకు వెళ్లిన పుట్ట మధూకర్‌కు గ్రామస్తులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసే ముందు ఆలోచన చేయకపోవడం మూలంగానే ఇన్నాండ్లు ఒకే కుటుంబం పరిపాలన చేస్తుందని, ఇక్కడి ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి హైదరాబాద్‌లో ఉంటూ నెలనెలా లక్షలాది రూపాయల జీతం తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంథని ప్రజలకు ఏమీ చేయలేదని ఆయన దుయ్యబట్టారు. ఈనాడు ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం ప్రలోభాలకు గురి చేసే విదంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రయత్నాలు చేస్తున్నారని, మంథనిలో ఎమ్మెల్యే అభ్యర్థి ఫోటోతో కూడిన గోడ గడియారాల లోడ్ పట్టుబడిందన్నారు. గోడ గడియారాలు, చీరలు, డీజే బాక్స్‌లు, పైసలతో ఓట్లు కొనేందుకు చూస్తున్నారని, మన ఓట్లతో గెలిచి ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి ఒక్కరికి సాయం చేయనోళ్లు మళ్లీ ఓట్ల కోసం విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ఆయన వివరించారు.ఐదేండ్లలో ఏ పేదింటి ఆడబిడ్డ పెండ్లికో,పేదబిడ్డ చదువుకో సాయం చేశారా అని ఆలోచించాలన్నారు. అలాంటి నాయకులకు ఓట్లు వేస్తే మళ్లీ ఐదేండ్లు కనబడరని, కేవలం ఎన్నికల వస్తేనే ఓట్ల కోసం వస్తారే కానీ మన కష్టాలు, కన్నీళ్లు పట్టించుకోరన్నారు.కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని, అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికే అమలు చేస్తుందన్నారు.

## కిట్స్ వరంగల్‌లో "ఎన్ లైటెనింగ్ ద ఎంట్రీ ప్రెన్యురల్ స్పిరిట్,

# ఫాస్టరింగ్ ఇన్నోవేషన్" అంశంపై అవగాహన






**-యువ వర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలనే లక్ష్యంతో ఎదగాలి కానీ జాబ్ సీకర్స్ గా కాదు**

**-ముఖ్య వక్త, అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ, కెసి చౌదరి వెల్లడి**

**వరంగల్, నవంబర్ 17, మనం న్యూస్ :** సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ వారు "ఎన్ లైటెనింగ్ ద ఎంట్రీ ప్రెన్యురల్ స్పిరిట్: ఫాస్టరింగ్ ఇన్నోవేషన్" అనే పేరుతో ఈవెంట్‌ను సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు ) సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ) విభాగపు విద్యార్థులు తమ వినూత్న ప్రారంభ విద్యార్థుల ఆలోచనల కోసం ఎన్‌లైటెనింగ్ ద ఎంట్రీ ప్రెన్యురల్ స్పిరిట్: ఫాస్టరింగ్ ఇన్నోవేషన్‌లి అనే అంశంపై అవగాహన సెషన్‌ను సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమములో ముఖ్య వక్త, అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్, ఎంఎస్ఎంఈ భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ, కెసి చౌదరి విచ్చేసి పాల్గొన్నారు.కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీ కాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ "ఎన్ లైటెనింగ్ ద ఎంట్రీ ప్రెన్యురల్ స్పిరిట్: ఫాస్టరింగ్ ఇన్నోవేషన్" అనే అంశంపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు హెడ్ ఐ స్వేర్ అర్ ఈ, డీన్స్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లను అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య వక్త, అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ-డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, కెసి చౌదరి మాట్లాడుతూ ఆవిష్కరణ అనేది ఏదైనా కొత్త ప్రక్రియ అని, ఇది కొత్త టెక్నాలజీలను పరిచయం చేయడం ద్వారా పునరుద్ధరించబడుతుంది మరియు తాజాగా అందించబడిన సర్వీసు అని హైలైట్ చేశారు. కొత్త ఐడియాస్ కు వాణిజ్య విలువ కలిగి ఉండడం ముఖ్యం. విలువను సృష్టించడం అనేది ఇన్నోవేషన్ ను నిర్వచించే లక్షణం. భారత ప్రభుత్వం అన్ని కీలక ఆవిష్కరణలను తీసుకొని, వాటిని ఒక ప్రత్యేకమైన ప్రక్రియ ద్వారా ప్రత్యేకమైన వ్యాపార నమూనాను అభివృద్ధి చేయడానికి ఎంఎస్ఎంఈ కి పంపుతోంది, ఇది ఇన్నోవేషన్ ప్రారంభానికి దారితీస్తుంది. పారిశ్రామిక వ్యవస్థాపకతకు రిస్క్ తీసుకునే వారు అవసరం. పాల్గొన్నవారు తమ వినూత్న ప్రారంభ ఆలోచనలు మరియు వ్యవస్థాపక నైపుణ్యాలను మెరుగుపరచడానికి విలువైన సూచనలను అందుకున్నారు. ప్రతిష్టాత్మకమైన ఇన్‌స్టిట్యూట్ కిట్స్ వరంగల్‌తో సహా తెలంగాణలో 59 హోస్ట్ ఇన్‌స్టిట్యూట్‌లు యం యస్ యం ఈ ఆధ్వర్యం లో పని చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం 1.15 లక్షల నాణ్యమైన స్టార్టప్‌లను గుర్తించింది. తెలంగాణలో ప్రపంచ స్థాయి టి-హబ్ మరియు టి-వర్క్స్ ఉన్నాయి, తెలంగాణ రాష్ట్రం పనితీరు విభాగంలో నంబర్-వన్ ర్యాంక్ సాధించింది. వినూత్న మైండ్ సెట్ ను పెంపొందించుకోండి. ప్రోటోటైప్ ఆలోచనలను అభివృద్ధి చేయండి. ఎంఎస్ఎంఈ (మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) 27 బ్రాంచ్ ఇన్‌స్టిట్యూట్‌లు, 22 టెక్నాలజీ సెంటర్‌లను కలిగి ఉంది. ఇది 6000 ఉత్పత్తులను తయారు చేస్తోంది, అంతే కాకుండా ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తోంది, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను నిర్వహించడం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మార్కెటింగ్, ఆవిష్కరణ, యువతలో వ్యవస్థాపకత సృష్టి కోసం శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తోంది. మీకు వినూత్న ఆలోచన ఉంటే బ్యాంకర్లు యం యస్ యం ఈ ద్వారా 95% విలువైన మూలధన సహాయాన్ని అందిస్తారు. అనగా మిగిలిన అయిదు శాతం మీరు పెట్టు బడిగా పెట్టుకోవాలి.

ప్రిన్సిపల్ ప్రొ కె అశోక్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ ఫల వంతమైన చర్చల ద్వారా అతిథి ప్రవేశపెట్టిన ఎన్నో కొత్త సవాళ్లు, విద్యార్థి లోకం కోసం కేంద్రం ద్వారా మా ఇన్‌స్టిట్యూట్‌లో ఆవిష్కరణలను రూప కల్పన చేయడానికి అవసరమైన సదు పాయలు మా యజమాన్యం వారు ఎప్పటి కప్పుడు అందిస్తున్నారు. హ్యాకథాన్ ద్వారా యాక్టివ్ పార్టిసిపేషన్ ద్వారా ఒక కోటి రూపాయల నిధులు మంజూరు అయినాయి. ఇన్నోవేషన్ మరియు వ్యవస్థాపకత అభివృద్ధి కోసం విద్యార్థుల ఆలోచనను పెంపొందించడానికి ఎకో సిస్టమ్ ను రూపొందించడానికి అధ్యాపకుడు మార్గదర్శక సాధనంగా నిలుస్తారు అని తెలిపారు. నైపుణ్యంతో పాటు సృజాత్మకతను జోడించి నాణ్యమైన వినూత్న ఆవిష్కరణ లను చేపట్టడం జరిగింది అని సగర్వంగా తెలుపుతూ ముగించారు.సెంటర్ ఫర్ ఐ స్వేర్ ఆర్ఈ హెడ్ ప్రొఫెసర్ కె రాజా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ వినూత్న ప్రారంభ ఆలోచనలను మెరుగుపరచడానికి విలువైన సూచనలను అందుకున్నారు, మంచి పారిశ్రామికవేత్తల కోసం పొటెన్షియల్‌ను ఆవిష్కరించడం, సృజనాత్మకతను పెంపొందించడం, దూసుకుపోయే ధైర్యం కలిగి ఉండడం, మార్పులను స్వీకరించడం, పునరుద్ధరణ చేయటం, అకడమిక్ ఫ్రేమ్‌వర్క్‌లో వ్యవస్థాపక సంస్కృతిని పెంపొందించడం ముఖ్య అంశాలు అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రూపేష్ కుమార్, శ్రీమయీ, మోక్షిత్ మరియు విష్ణులతో కూడిన స్టూడెంట్స్ అలయన్స్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ లీడర్‌షిప్ (సెయిల్) అంకితభావంతో కూడిన విద్యార్థి సంఘం నిర్వహించింది. దీనికి శివశ్రీ మయీ యాంకరింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు, సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ-హెడ్, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి, డీన్ ప్రొఫెసర్ కె వేణుమాధవ్ (విద్యా వ్యవహారాలు) సిఓఇ ప్రొఫెసర్ వి రాజగోపాల్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డా డి ప్రభాకరా చారి, వివిధ విభాగాల హెచ్‌ఓడి లు ప్రొఫెసర్ పి నిరంజన్, ప్రొఫెసర్ ఎం శ్రీకాంత్, ఐఐసి ప్రెసిడెంట్, డా ఎస్ సునీల్ ప్రతాప్ రెడ్డి, ఐఐసి కన్వీనర్, కె అజిత్, ఇడిఎల్ కన్వీనర్, కె కిషోర్ కుమార్, ఐడియా ల్యాబ్ టెక్ కన్వీనర్, డాక్టర్ వి రాజు, డాక్టర్ ఎస్ చంద్రమౌళి, డా సమీర్, అధ్యాపకులు, 210 పై చిలుకు విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.



## నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**-ఎన్నికల సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులు ఎస్ షణ్ముగ రాజన్, రాజేష్ కుమార్, అమిత్ ప్రతాప్ సింగ్**



**వరంగల్ (వర్ధన్నపేట), నవంబర్ 17, మనం న్యూస్ :** నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్, ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ లు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో జరిగిన సమావేశంలో వారు వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానజీ వాఖడే తో కలిసి పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా ఫేక్ న్యూస్ లు శాంతి భద్రతలను విఘాతం కలిగించే పోస్టులు పెట్టొద్దు అన్నారు. అలాంటి పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సి విజిల్ ఆప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని ఏమైనా ఫిర్యాదులు వచ్చిన గంట లోగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా ఆర్ఓ అశ్విని తానజీ వాఖాడే మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం అభ్యర్థులు విధిగా మూడు రకాల (ఏ,బి,సి)వ్యయ రిజిస్టర్లు నిర్వహించాల్సి ఉంటుందని, అట్టి రిజిస్టర్ లను ఈనెల 18, 22, 27 తేదీలలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కేంద్ర వ్యయ పరిశీలకులు పరిశీలించి షాడో రిజిస్టర్ కు అభ్యర్థి నిర్వహిస్తున్న రిజిస్టర్ సరి పోల్చడం జరుగుతుందని, అభ్యర్థులు చేసే ఖర్చులను రేట్ చాట్ ప్రకారం లెక్కించడం జరుగుతుందని, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజుల లోగా జిల్లా ఎన్నికల అధికారి (డిఈఓ)కు రిజిస్టర్ లు అందజేయాలని లేనిచో సెక్షన్ 10 ఏ క్రింద అనర్హులు అవుతారన్నారు. పోలింగ్ నిర్వహణకు ముందు 48 గం. ముందే ప్రచారాన్ని ఆపివేయాలని,ఇట్టి కూలింగ్ పీరియడ్ లో ప్రచారం నిర్వహించకూడదని, అభ్యర్థులు 3 సార్లు ప్రింట్ మీడియా యందు ఆంటిసిడెంట్స్ వివరాలు ప్రచురించాలని, అభ్యర్థి ఎన్నికల్లో 40 లక్షలకు మించి ఖర్చుచేయడానికి వీలులేదని, ఖర్చు పెట్టే ప్రతి రూపాయి రిజిస్టర్ లో నమోదు చేయాలనీ, ఇప్పటి వరకు వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధి లో సీ-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, వ్యయ రిజిస్టర్ ల సమర్పణకు అభ్యర్థి తరపున ఏజెంట్ ను నియమించుకుని సమర్పించవచ్చునని, చేసే ఖర్చులు అభ్యర్థికి, పార్టీ కీ ఎలా వెళతాయని అంశంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు సంజీవరెడ్డి, రామిరెడ్డి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ ఆఫీసర్ నాగ నారాయణ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ విజయ్, పోటీలో ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్ నాయకులు



**చిగురుమామిడి, నవంబర్ 17 మనం న్యూస్:** చిగురుమామిడి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో నిస్వార్థమైన, పనిచేసిన ఉద్యమ కారులకు గుర్తింపు లేదని ఉద్యమ ద్రోహులకు, పారచ్యూట్ లీదర్లకు, భజన పరులకు, చెంచగిరి చేసేవాళ్లతో నిండిపోయిందన్నారు. ఇలాంటి నాయకులకు అభివృద్ధి మీద చిత్త శుద్ధి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. బి అర్ ఎస్ లో కార్లు, ఖద్దరు, కరెన్సీ ఉన్నవాళ్లే రాజ్యమేలుతున్నారని దళిత బహుజన నాయకులకు స్థానం లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఆత్మ గౌరవం కోసం ఏర్పడ్డ తెలంగాణ 9 ఎండ్ల కాలములో అప్పుల కుప్పగా మారిందన్నారు. బలి దానమైన యువకుల ఆత్మ ఘోష బి అర్ ఎస్ ప్రభుత్వాన్ని శాపిస్తుందన్నారు. ఉద్యోగాల కోసం కొచింగుల పేర, దరఖాస్తు పేర లక్షల రూపాయలు అప్పుల పాలైనరన్నారు. నిరుద్యోగ యువకులు, మహిళా పావలా వడ్డి రుణాలు లేక నిర్వీర్యం అవుతుందన్నారు. రైతు బంధు, రుణమాఫీ పథకాలు లోపభయిష్టమైనవన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు

**-కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.. ప్రచార సభలో కర్ణాటక మంత్రి దినేష్ గుండురావు**





**ధర్మసాగర్ , నవంబర్ 17 మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పక నెరవేరుస్తుందని ,రాష్ట్రంలో అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు అన్నారు. శుక్రవారం మండలం లోని మలక్ పల్లి, ధర్మపురం, కరుణాపురం, రాంపూర్, పెద్ద పెండ్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం జరిగిన సభలో లికర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 5. గ్యారెంటీ హామీలను, కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మొదటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, పరిపాలన చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అనడానికి, గ్రామాల పరిస్థితి చూస్తే తెలుస్తుంది ఆయన అన్నారు. పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి చేయని అభివృద్ధి ,మళ్లీ చేస్తామంటే నమ్మవద్దని ప్రజలను ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందని ఆయన తెలిపారు .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపూర%శీ% ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. టి పి సి సి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ



పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి, కడియం శ్రీహరి కి ఓటమి భయం పట్టుకుందని , రాజకీయంగా ఎదుర్కోలేక మహిళల పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆమె విమర్శించారు .మహిళలను వ్యక్తిగతంగా విమర్శించడం సరైందికాదని , చౌకబారు మాటలు మాట్లాడుతూ మహిళలను కించపరిచినట్లయితే ప్రజాక్షేత్రంలో తగిన రీతిలో గుణపాఠం తప్పదని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క గ్రామం కుడా అభివృద్ధి చెంద లేదని ఆమె అన్నారు. గ్రామ గ్రామాన ఇప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి తప్ప ,డబుల్ బెడ్ రూములు ఒక్కటి లేదన్నారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేకనే కడియం శ్రీహరి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు. ఈ నెల లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని సింగపూర%శీ% ఇందిర ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గంగారపు అమృత రావు , జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి , నాయకులు ,ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మహమ్మద్ పాషా, కోఆపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జాలిగపు లక్ష్మి దుర్గయ్య, మండల మహిళా అధ్యక్షురాలు యామిని, వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు యువజన సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.